క్లుప్తంగా

రేపు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పర్యటన

నల్లచెరువు: కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ గురువారం మండలంలో పర్యటించనున్నట్లు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి మంగళవారం తెలిపారు. మక్బూల్ అహ్మద్ సమన్వయకర్త హోదాలో మొదటిసారి మండల పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీపతి, బావాఖాన్, సమిఉల్లా, జిలాన్, హైటెక్ రమణ, నవాజ్, రమణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేత



కర్నూలులో పింఛన్ అందిస్తున్న వలంటీర్ చంద్రకళ

చెన్నేకొత్తపల్లి: మండలంలోని నాగసముద్రం సచివాలయ పరిధిలోని ఎన్ఎస్ గేటు గ్రామానికి చెందిన సుధాకర్ అనే పింఛనుదారుడు అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామ మహిళా వలంటీర్ చంద్రకళ మంగళవారం కర్నూలు నగరానికి వెళ్లి ఆస్పత్రిలో రూ.3వేలు పింఛన్ అందజేసింది.

నిబంధనలు ఉల్లంఘించి తరగతులు

కదిరి అర్బన్: సెలవురోజుల్లో ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘించి తరగతులు నిర్వహిస్తున్నాయి. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం ఆయా పాఠశాలల వద్దకు చేరుకొని తరగతులను అడ్డుకున్నారు. సదరు పాఠశాలల యాజమాన్యంపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేంద్ర, కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు తారు రోడ్డు ప్రారంభం

ఎన్‌పీకుంట: కదిరి - రాయచోటి ప్రధాన రహదారి నుంచి వంకమద్ది మీదుగా పెదరాంపల్లి వరకు నిర్మించిన నూతన తారు రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ ఈటెరాము మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

సిమెంట్ లారీ బోల్తా

బత్తలపల్లి: తాడిపత్రి నుంచి కేరళకు సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ మంగళవారం బత్తలపల్లి సమీపంలోని జగనన్న కాలనీ దాటి కొద్దిగా ముందుకు రాగానే ముందు టైరు పగిలి అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. డ్రైవర్ ఆసిఫ్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. స్థానికులు డ్రైవర్‌ను బయటకుతీశారు.ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

వేధిస్తున్నారని ఫిర్యాదు

కదిరి అర్బన్: తన భర్త, అత్తమామలు వేధిస్తున్నారంటూ కదిరి మండలం గంగన్నగారిపల్లికి చెందిన రామాంజులమ్మ అనే మహిళ మంగళవారం రూరల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త మోహన్‌తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ తెలిపారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

తాడిమర్రి: పౌష్టికాహారంతో తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్యాధికారిణి హరిత అన్నారు. స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ పథకం కింద మంగళవారం ఆమె గర్భిణులకు బీపీ, షుగర్, రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకుంటూ టీకాలు వేయించు కోవాలన్నారు. తాజా ఆకుకూరలు, తాజా కూరగాయలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెద్దకోట్ల గ్రామంలో డాక్టర్ గోవర్దన్ నాయుడు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు.

అమ్మవారికి విశేష పూజలు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని కొల్లాపురమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణ, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షుడిగా సతీష్



సతీష్

కదిరి టౌన్: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షుడిగా బండారు సతీష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌కు రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ జగన్ యాదవ్ అభినందనలు తెలిపారు. సతీష్ తండ్రి డాక్టర్ శ్రీరాములు కదిరిలో ప్రముఖ వైద్యుడిగా గుర్తింపు ఉందన్నారు.

జగనన్నకే మళ్లీ పట్టం కడదాం

• ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: అన్ని వర్గాల పేదలకు నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగనన్న సంక్షేమ సారథిగా నిలిచారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని మల్లాకాలువ, ఓబుళనాయనపల్లి, చిన్నూరు, బత్తలపల్లి, ధర్మపురి, ఆకుతోటపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. వృద్ధులను ఆప్యాయంగా పలుకరించారు. మీ మనవడు జగనన్న రూ.3వేల పింఛన్ అందిస్తున్నాడని చెప్పగానే వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. అయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవుతున్నారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు దోచుకుతిన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పార్టీలు, కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఓబుళనాయపల్లిలో నాడు–నేడు కింద రూ.11.98 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ పాఠశాలను ఎంఈఓ గోపాల్ నాయక్, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు సదుపాయాలు కల్పించామన్నారు.

రూ.4.05 కోట్లతో మల్లాకాలువ పంచాయతీలో అభివృద్ధి పనులు

మల్లాకాలువలో రూ.4.05 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీలకు రూ.40 లక్షలు, గ్రామ సచివాలయ నిర్మాణానికి రూ.43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.23.94 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.20.80 లక్షలు, పాల శీతల కేంద్రం నిర్మాణానికి రూ.17.50 లక్షలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్ నిర్మాణానికి రూ.3లక్షలు, నాడు నేడు కింద పాఠశాలల మరమ్మతులకు రూ.74లక్షలు, డిజిటల్ లైబ్రరీ కోసం రూ.16.50 లక్షలు, తారు రోడ్డు నిర్మాణానికి రూ.1.20 కోట్లు, తాగునీటికి రూ.7.50 లక్షలు, తాగునీటి సౌకర్యం కోసం రూ.14.50 లక్షలు, వాటర్ హార్వెస్టింగ్‌కు రూ.50 లక్షలు, జలజీవన్ మిషన్‌కు రూ.6లక్షలు వ్యయం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ధర్మపురి పంచాయతీలో రూ.2.28 కోట్లతో అభివృద్ధి పనులు

ధర్మపురి పంచాయతీలో రూ.2.28 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలకు రూ.40లక్షలు, గ్రామ సచివాల నిర్మాణానికి రూ.43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.23.94 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రానికి రూ. 20.80లక్షలు, పాల సేకరణ కేంద్రానికి రూ.17.67లక్షలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌కు రూ.3లక్షలు, నాడు నేడు కింద పాఠశాలల అభివృద్ధికి రూ.47లక్షలు, సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 6లక్షలు, తాగునీటి సౌకర్యం కోసం రూ.20.20లక్షలు, జలజీవన్ మిషన్‌కు రూ.6 లక్షలు వ్యయం చేసినట్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చిన్నకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు హనుమంతరెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్ నాయుడు, ఆదినారాయణ(ఆదెప్ప), మురళీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామయ్య, మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, ఓబిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ధర్మపురి రాజు, నాయకులు గొట్లూరు సంగాలప్ప, పరంధామరెడ్డి, చింతా శివ, రామాంజినేయులు, లక్ష్మినారాయణ, ఆదిశేషారెడ్డి, సూర్యనారాయణ, పోతులయ్య, ధర్మపురి, ఆకుతోటపల్లి గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

19 నుంచి వైఎస్సార్ రైతు సంకల్ప విజయ యాత్ర



గంగిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ ఏవీ రమణారెడ్డి



గూనిపల్లిలో సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: నియోజకవర్గంలోని 193 చెరువులను నీటితో నింపేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఈనెల 19 నుంచి చేపట్టిన డాక్టర్ వైఎస్సార్ రైతు సంకల్ప విజయ యాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ ఏవీ రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పుట్టపర్తి మండలం పెడపల్లి, కొట్లపల్లి, నిడిమామిడి, ఇరగరాజుపల్లి, గంగిరెడ్డిపల్లి, చెర్లోపల్లి, బొంతలపల్లి, అమగొండపాళ్యం, వెంగళమ్మచెరువు, జగరాజుపల్లి, వెంకలగారిపల్లి, పైపల్లి గ్రామ పంచాయతీల్లో నాయకులు, కార్యకర్తలను కలిసి కార్యక్రమం వివరాలను తెలియజేశారు. పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని సూచించారు. చెరువులను నింపడానికి అనుమతులు రావడంతో త్వరలో పనులు మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఇందు కోసం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అమడగూరు, ఓడీ చెరువు, నల్లమాడ, కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, పార్టీ పరిశీలకులు మాధవరెడ్డి, ఫొటోసాయి పాల్గొన్నారు.

పుట్టపర్తి: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేపట్టనున్న వైఎస్సార్ రైతు సంకల్ప విజయ యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు బుక్కపట్నం మండలంలోని గూనిపల్లి, సిద్దరాంపురం, బుక్కపట్నం, బుచ్చయ్యగారిపల్లి తదితర పంచాయతీలలో పార్టీ నేతలు, రైతులతో సమావేశం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ గోవర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని తూంచర్లలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల మంజూరు, భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారంపై మండల స్థాయి అధికారులతో మాట్లాడి, వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ అలివేలమ్మ, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, ఎంఈఓ అరుణమ్మ, హౌసింగ్ ఏఈ చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

జగనన్నతో పేదల ఆర్థికాభివృద్ధి



కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, నారాయణరెడ్డి తదితరులు

ధర్మవరం: ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగనన్నతోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ మట్టిద్దుల సుజాత అన్నారు. పట్టణంలోని 40వ వార్డు సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా టీడీపీ నాయకుల ఇళ్లకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చెబితేనే సంక్షేమ పథకాలు అందేవన్నారు. జగనన్న పాలనలో ఎలాంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్‌ను విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కడప రంగస్వామి, నాయకులు మట్టిద్దుల కేశవరెడ్డి, చాంద్‌బాషా, పెద్దిరెడ్డి శ్రీనివాసులు, సుబహాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు



ప్రయాణికులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ మైనోద్దీన్

కదిరి అర్బన్: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ ధ్యేయమని డిపో మేనేజర్ మైనోద్దీన్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. బెంగుళూరు బస్సుల సమయం మార్చాలని తనకల్లుకు చెందిన బాబ్‌జాన్ కోరారు. తనకల్లు మీదుగా నడిచే బెంగుళూరు సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని సురేంద్రబాబు కోరారు. భూపతివారిపల్లికి సెలవురోజుల్లో బస్సు నడపాలని శంకర్‌రెడ్డి, వెంకటరమణ, వసుధలు కోరారు. దొన్నికోట మీదుగా నల్లమాడ, ఓడీసీలకు బస్సు సర్వీసు నడపాలని మూలప్పగారిపల్లి చెందిన నరేష్ కోరారు. రూట్ సర్వే నిర్వహించి ప్రయాణికుల సౌకర్యం మేరకు బస్సు సర్వీసులు నడుపుతామని డీఎం తెలిపారు. అసిస్టెంట్ డీఎం హరిమోహన్ పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం



కొండకమర్లలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి: రోగులకు పైసా ఖర్చు లేకుండా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నారని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పేద వర్గాలను దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్ గ్రామ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్దన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నేత బట్టల కేశప్ప పాల్గొన్నారు.

ఓడీ చెరువు: మండల పరిధిలోని కొండకమర్లలో సచివాలయం-2 పరిధిలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కొండకమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. మ సర్పంచ్ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్ సౌకర్యం

• ఆర్డీఓ భాగ్యరేఖ



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి అర్బన్: సార్వత్రిక ఎన్నికల సమయంలో దివ్యాంగులకు వీల్ చైర్ సౌకర్యం ఉంటుందని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, దివ్యాంగుల సమక్షంలో ఈవీఎంలతో ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఆర్డీఓ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ పనితీరు, నోటాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసే సమయంలో పూర్తిగా నడవ లేని దివ్యాంగులకు వీల్ చైర్ సదుపాయం ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు వేసిన అనంతరం వీవీ ప్యాట్‌లో ఓటు నమోదు చేసిన విషయం చూడవచ్చన్నారు. ఒక్కో ఓటుకు 10 నిమిషాల సమయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీటీ నరసింహులు, దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు షఫీ, రామాంజనేయులు, డీఏఓ జిలాని పాల్గొన్నారు.

అనాథ బాలికకు ఆర్థిక సాయం



బాలిక వర్షిణికి చెక్కు అందిస్తున్న సంజీవరెడ్డి

పుట్టపర్తి: సాయిగీతా స్కూల్‌లో చదువుతున్న అనాథ బాలిక వర్షిణికి పుట్టపర్తికి చెందిన స్నేహలత ఫౌండేషన్ చైర్మన్ తలమర్ల సంజీవరెడ్డి రూ.10 వేల చెక్కును మంగళవారం ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో అందించారు. కో–ఆప్షన్ సభ్యుడు రఫిక్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఓబుళంపల్లిలో బుధవారం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న వైద్య శిబిరానికి వచ్చే వారు తమ అధార్ కార్డు, సెల్‌ఫోన్ తీసుకు రావాలన్నారు.

జగన్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని జెడ్పీటీసీ గోవింద రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్టీడీ శ్రీనివాస రెడ్డి, సన్నాయప్ప సిద్దప్ప, లక్ష్మీరెడ్డి, ఓబిరెడ్డి, కృష్ణమూర్తి, కేశవయ్య, నారాయణ స్వామి, జయరామిరెడ్డి, బుక్కారెడ్డి, బర్రి లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఆంగ్ల మీడియం హైస్కూల్‌లో మంగళవారం రెండోరోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ నిర్మలాదేవి సమక్షంలో విద్యార్థినులు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డైరెక్టర్లు సూర్యప్రకాష్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

నేడు 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు

గాండ్లపెంట: మండల స్థాయి 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడా పోటీలు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ మంగళవారం తెలిపారు. తొలుత క్రికెట్, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ తదితర క్రీడలను నిర్వహిస్తామన్నారు. క్రికెట్‌లో 7 జట్లు పాల్గొంటాయని, మిగిలిన క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు చెప్పారు.

ధర్మవరం: పట్టణంలో ఈనెల 10నుంచి 20వ తేదీ వరకు మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో వాలీబాల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్, కళాజ్యోతి ఆడిటోరియంలో బ్యాడ్మింటన్, తారకరామాపురంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో కబడ్డీ, ఖోఖో క్రీడలు నిర్వహించనున్నామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్నివర్గాలకూ న్యాయం



రామగిరిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

రామగిరి: వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం జరిగిందని ఆపార్టీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి పే ర్కొన్నారు. మంగళవారం రామగిరిలో మండల నాయకులతో కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, దాసరి మోహన్ బాబు, రామకృష్ణారెడ్డి, బాబయ్య, చిరంజీవి, రాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రూ.10వేల పింఛన్ పంపిణీ అందజేత



పింఛన్ అందిస్తున్న కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్

ధర్మవరం: పట్టణంలోని 25వ వార్డులో డయాలసిస్ పేషెంట్ రామ్మోహన్‌కు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ రూ.10వేల పెన్షన్ అందించారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

తనకల్లు: మండల పరిధిలోని కొర్తికోటలో సర్పంచ్ లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీకి నూతనంగా ఏడు పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్యా యత్నం

ధర్మవరం రూరల్: వేర్వేరుఘటనల్లో ఇద్దరు ఆత్మహత్యకు యత్నించారు. వివరాలు..ధర్మవరం పట్టణంలోని లక్ష్మీనగర్‌కు చెందిన రవీంద్ర అనే యువకుడు ముక్కులోకి దోమలకు వాడే హిట్‌ను కొట్టుకొని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గమనించి ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి డబ్బు ఇవ్వలేదని అతను మనో వేదనతో ఆత్మహత్యా యత్నం చేశాడు. అదేవిధంగా తుంపర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మనోహర్ మంగళవారం రాత్రి ఊరు బయట పొలాల్లో పురుగుల మందు సేవించాడు. స్థానికులు గమనించి ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భానుప్రకాష్‌లు చెన్నకేశవస్వామి మూలవిరాట్‌ను ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసింది. కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఈఓ వెంకటేశులు, ఉపాధ్యక్షుడు కుండా చౌడయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వాచ్‌మెన్‌కు పాముకాటు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయానికి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కేశవనగర్‌కు చెందిన అంకన్న మంగళవారం చెత్తను శుభ్రం చేస్తుండగా పాము కరిచింది. అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

సమావేశానికి ఆహ్వానం

కదిరి అర్బన్: ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఈ నెల 14న స్థానిక నిర్వహించే బీసీ రౌండ్‌టేబుల్ సమావేశానికి కుమ్మరవాండ్లపల్లిలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణను బీసీ ఉద్యోగులు మంగళవారం ఆహ్వానించారు. కార్యక్రమంలో బీసీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సంపంగి గోవర్ధన్ పాల్గొన్నారు.